بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَ نُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَ عَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 16.02.2018 (Telugu)**

## హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నిద్రించే ముందు ఎల్లప్పడు ఆయతుల్ కుర్సి, ఇఖ్లాస్, ఫలఖ్, అన్నాస్ అధ్యాయములను మూడు సార్లు చదివి చేతులపై ఊది ఆ చేతులను తమ శరీరముపై రుద్దుకునేవారు

## మనము గడుపుచున్న ఈ పరిస్థితుల దృష్ట్యా దుఆలు, ప్రార్థనలు, స్మరణ వైపు ప్రత్యేక శ్రద్ధ వహించవలెను. జమాఅత్ కుట్రలు, పీడనములు, ఈర్ష్యపడువారి, శత్రువుల దుష్టము నుండి సురక్షితముగా వుండుటకు అతి ముఖ్యమైన బాధ్యతగా భావించి శ్రద్ధ చూపవలెను

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 16.02.2018 తేదీన - మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. నేను అల్లాహ్ తఆలాను నమ్ముతాను అని ప్రకటించే ఒక విశ్వాసి అల్లాహ్ తఆలా మనలను ప్రార్థన కొరకు పుట్టించాడని, అల్లాహ్ తఆలా ప్రతి ఆదేశమును సదా గుర్తుంచుకోవలెను. అల్లాహ్ తఆలా ఇట్లనెను. وَمَا خَلَقْتُ الْجِنَّ وَالْإِنْسَ إِلَّا لِيَعْبُدُوْنِ అనగా జిన్నాతులను, మానవులను వారు నన్ను ఆరాధించవలెనను ఉద్దేశముతో నేను పుట్టించితని. ప్రార్థన పద్ధతులు కూడ మనకు అల్లాహ్ తఆలా తెలిపెను. వీటిలో ఆచరణీయ భాగము కూడ గలదు. అనగా బాహ్య కదలికలతో పాటు ప్రార్థనల పదములు కూడ గలవు. వీటిని స్మరణ అని కూడ అనవచ్చును. నమాజులో ఈ రెండు విషయములు గలవు. అనగా బాహ్య కదలికలు కూడ గలవు. స్మరణ కూడ గలదు. దుఆలు కూడ గలవు. నమాజుల తరువాత కూడ స్మరణ, దుఆలు చేయుట, అల్లాహ్ తఆలాను గుర్తుంచుకొనుట ఒక విశ్వాసి కర్తవ్యము. పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తఆలా వివిధ ప్రవక్తల పేరున అనేక దుఆలను అల్లాహ్ తఆలా బోధించెను. వాటిని మనము నమాజులో కూడ చదవవచ్చును, పనులలో నిమగ్నమైనప్పుడు కూడ చదువుతాము. మాకు ఫలానా బాధ గలదు, ఫలానా ఇబ్బంది గలదు. కనుక మేము స్మరించుటకు ఏదో ఒక దుఆ, స్మరణ సూచించగలరని ప్రజలు తమ లేఖలలో వ్రాస్తారు. నమాజుల వైపు దృష్టి సారించవలెనని, సజ్దాహ్‌లలో దుఆలు చేయగలరు, నమాజులో దుఆలు చేయగలరు, అల్లాహ్ తఆలాతో దుఆ చేయవలెనని నేను తరచుగా ప్రజలకు వ్రాస్తాను. కాని నేడు ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సున్నత్ కూడ అయిన ఒక స్మరణ గురించి నేను తెలుపదలచితిని. ఇవి అల్లాహ్ తఆలా తరపున అవతరించిన దుఆలు కూడ. వీటి సారమును గూర్చి ఆలోచించి గమనించినచో దైవ ఏకత్వము కూడ తెలియును. అల్లాహ్ తఆలా రక్షణ, ఆశ్రయములో కూడ వచ్చును. అన్ని రకాల దుష్టత్వముల నుండి సురక్షితముగా వుండును. ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా క్రమం తప్పకుండా ప్రతి రోజు రాత్రి నిద్రించే ఈ ముందు దుఆలను చదివేవారు. చదవాలని అనుచరులను కూడ ఆదేశించేవారు. అనేక చోట్ల ఈ దుఆల ప్రాముఖ్యత, లాభములను వారు ప్రస్తావించిరి.

కథనములో ఇట్లు గలదు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నిద్రించే ముందు ఎల్లప్పుడు ఆయతుల్ కుర్సి, ఇఖ్లాస్, ఫలఖ్, అన్నాస్ అధ్యాయములను మూడు సార్లు చదివి చేతులపై ఊది ఆ చేతులను తమ శరీరముపై రుద్దుకునేవారు. తల నుండి తమ చేతులు ఎక్కడి వరకు అందునో అక్కడి వరకు రుద్దుకునేవారు. ఏ పనిని వారు క్రమం తప్పకుండా చేశారో అది వారి సున్నత్ అయినది. ఆ పనిని ప్రతి ముస్లిం చేయవలెను. ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి సున్నత్‌ను ఆచరించాలని ఈ కాలములో అహ్మదీయులమైన మనకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సూచించిరి. కనుక మనము దీనిని ఆచరించుటకు ప్రత్యేక దృష్టి సారించవలెను. మనము గడుపుచున్న ఈ పరిస్థితుల దృష్ట్యా తమ స్వంత ఆధ్యాత్మిక, ప్రాపంచిక అవసరాల

కొరకు దుఆలు, ప్రార్థనలు, స్మరణ వైపు ప్రత్యేక శ్రద్ధ వహించవలెను. జమాఅత్ పరమైన కుట్రలు, పీడనములు, ఈర్ష్యపడువారి, శత్రువుల దుష్టము నుండి సురక్షితముగా వుండుటకు అతి ముఖ్యమైన బాధ్యతగా భావించి శ్రద్ధ చూపవలెను. ఈ స్మరణ, సూక్తుల ప్రాముఖ్యత మరిన్ని హదీసులలో కూడ లభించును. వాటిని నేను మీకు తెలుపుతాను. ఆయతుల్ కుర్సి గురించి రెండు వారముల క్రితం తెలిపియుంటిని. నేడు పవిత్ర ఖుర్ఆన్ చివరి మూడు హదీసుల గురించి మాట్లాడెదను.

హ్రజత్ ఆయిషా రజియల్లాహు తఆలా అన్‌హా ఇట్లు తెలిపిరి. ప్రతి రోజు రాత్రి పూట నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం నిద్రకు ఉపక్రమించే ముందు తమ అర చేతులను జోడించి, వాటిలో قُلْ هُوَاللّٰهُ اَحَدٌ، قُلْ اَعُوْذُ بِرَبِّ الْفَلَقِ, قُلْ اَعُوْذُ بِرَبِّ النَّاسِ చదివి ఊదుకునేవారు. అనంతరం సాధ్యమైనంత వరకు రెండు చేతులను తమ శరీరముపై రద్దుకునేవారు. వారు తమ తల, ముఖము నుండి తమ రెండు చేతులను రుద్దుకోవడం మొదలు పెట్టి, వారి చేతులు అందిన కాడికి రుద్దుకునేవారు. వారు మూడు సార్లు ఇలా చేసేవారు.

వారు సల్లల్లాహు అలైహి వసల్లం దీనిని ఎంత జాగ్రత్తగా చేసేవారనగా వారు సల్లల్లాహు అలైహి వసల్లం చివరిసారి అస్వస్థతకు గురైనప్పుడు హ్రజత్ ఆయిషా రజియల్లాహు అన్‌హా స్వయముగా ఈ దుఆలు చదివి హుజూర్ చేతులలో ఊది వారి చేతులను వారి శరీరముపై రుద్దేవారు. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం క్రమం తప్పకుండా ఇలా చేసినందుకే హ్రజత్ ఆయిషాకు ఈ ఆలోచన కలిగెను. దీని శుభమును హ్రజత్ ఆయిషాకు హుజూర్ ఎంతో చక్కగా చెప్పియుండిరి.

అనుచరులకు కూడ ఈ అధ్యాయముల శుభములు, ప్రాముఖ్యతను వారిట్లు వివరించిరి. దీని గురించి హ్రజత్ ఉఖ్బా బిన్ ఆమిర్ ఇట్లు తెలిపిరి. నేను రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లంతో భేటి అయినప్పుడు వారు సల్లల్లాహు అలైహి వసల్లం ముందుకు వచ్చి నా చెయ్యి పట్టుకొని ఇట్లనిరి. ఓ ఉఖ్బా బిన్ ఆమిర్! బైబిల్, ఇంజీల్, జబూర్, పవిత్ర ఖుర్ఆన్‌లో అవతరించిన వాటిలోని ఉత్తమోత్తమ మూడు అధ్యాయములు చెప్పనా? తప్పక చెప్పగలరని నేను వేడుకొంటిని. అనంతరం వారు قُلْ هُوَاللّٰهُ اَحَدٌ، قُلْ اَعُوْذُ بِرَبِّ الْفَلَقِ, قُلْ اَعُوْذُ بِرَبِّ النَّاسِ చదివి వినిపించిరి. ఇంకా ఇట్లనిరి. ఓ ఉఖ్బా! నీవు వీటిని మరచిపోకుము. వీటిని చదవకుండా రాత్రి గడపకుము. ఉఖ్బా ఇట్లనిరి. వారు సల్లల్లాహు అలైహి వసల్లం వీటిని మరచిపోకూడదని చెప్పినప్పటి నుండి నేను వాటిని మరచిపోలేదు. వీటిని చదవకుండా నేను ఒక్క రాత్రిని కూడ గడపలేదు.

ఇఖ్లాస్ అధ్యాయ ప్రాముఖ్యత గురించి హ్రజత్ అబూసయీద్ ఖుద్రి రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. ఒక వ్యక్తి قُلْ هُوَاللّٰهُ اَحَدٌ ను పదే పదే చదువుచు చూసి, ఉదయం ఒకరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఈ విషయము మొత్తం తెలిపిరి. ఈ విషయమును ఆ వ్యక్తి అల్పము లేదా అప్రధానమైన విషయముగా భావించి ఫిర్యాదు రూపంలో తెలిపెను. అప్పుడు రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఎవరి చేతిలో నా ప్రాణమున్నదో ఆ అల్లాహ్ ప్రమాణము చేసి తెలుపుచున్నాను ఇది పవిత్ర ఖుర్ఆన్ మూడవ భాగము. హ్రజత్ అబూసయీద్ ఖుద్రి రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులతో ఇట్లనిరి. ఒక రాత్రి పవిత్ర ఖుర్ఆన్‌లోని మూడవ వంతు మీలో ఎవరైనా చదవగలరా? ఈ విషయమును అనుచరులు కష్టతరముగా భావించిరి. ఒక్క రాత్రి పవిత్ర ఖుర్ఆన్‌లోని మూడవ వంతు మాలో ఎవరు చదవగలరని అనుచరులనిరి. اللہ الواحد الصمد- అనగా ఇఖ్లాస్ అధ్యాయము పవిత్ర ఖుర్ఆన్‌లోని మూడవ వంతు అని వారు సల్లం సూచించిరి.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. దీనిని మూడవ వంతు అని వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఎందుకనిరి? ఎందుకనగా దేవ ఏకత్వమును నిరూపించుటకు, స్థాపించులకు అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌ను దింపెను. ఈ అధ్యాయములో ఎంతో చక్కగా స్పష్టముగా సంక్షిప్త రూపంలోనే దైవ ఏకత్వము ప్రస్తావించబడెను. దీని పదములను ఆలోచించి, ఆచరించినచో మానవుడు నిజమైన దైవ ఏకత్వమును పాటించగలడు. ఇఖ్లాస్ అధ్యాయమును మాత్రమే చదివి నేను పవిత్ర ఖుర్ఆన్ మూడవ వంతు చదివినానని భావించకూడదు. దీనిని చదివి, దైవ ఏకత్వమును ఆలోచించుకొని, దానిని పాటించగలరని దీని అర్థము.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. పవిత్ర ఖుర్ఆన్ ఏమిటి? దైవ ఏకత్వ స్థాపనయే పవిత్ర ఖుర్ఆన్ పని. ఇందుకు

ప్రతి మానవుడు ప్రయత్నించవలెను, దుఆ కూడ చేయవలెను. మరల హ॥్రజత్ ఆయిషా రజియల్లాహు తఆలా అన్‌హా ఒక కథనములో ఇట్లనిరి. ఒక వ్యక్తిని రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఒక యుద్ధములో సైన్యాధికారిగా చేసి పంపిరి. అతడు తమ తోటివారికి నమాజ్ చదివించుచు పఠనమును قُلْ هُوَاللّٰهُ اَحَدٌ తో ముగించేది. అనుచరులు తిరిగి వచ్చినప్పుడు ఈ విషయమును వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలిపిరి. అతడెందుకు అలా చేసేవాడో అతన్ని అడగండని వారు సల్లల్లాహు అలైహి వసల్లం అనిరి. అనుచరలు అతన్ని అడగగా అతడిట్లనెను. ఇవి దయామయుడైన అల్లాహ్ గుణములు అయినందున నాకు చాలా ఇష్టమైనవని చదువుతాను. అల్లాహ్ తఆలా కూడ అతన్ని ఇష్టపడుచున్నాడని అతనికి తెలుపగలరని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనిరి.

ఉబై బిన్ కాబ్ (రజి) ఇట్లనిరి. తమ ప్రభువు వంశ వృక్షం మాకు తెలుపగలరని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో అన్యారాధకులు అన్నప్పుడు అల్లాహ్ తఆలా قُلْ هُوَاللّٰهُ اَحَدٌ۔ اَللّٰهُ الصَّمَدُ ను అందించెను. అతడు స్వయంభువు. అతడెవరికి తండ్రి కాదు, అతనికి తండ్రి లేడు. పుట్టిన ప్రతి ప్రాణి తప్పక మరణించును. మరణించే ప్రతి ఒక్కరికి ఒక వాసరసుడుండును. కాని వైభవోపేతుడైన అల్లాహ్ మరణించడు, అతనికెవరు వారసులు లేరు. ولم يكن له كفوا احد అతన్ని పోలిన వారు మరెవ్వరు లేరు. అతనికి సమానంగా మరెవ్వరు లేరు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరని హ॥్రజత్ అబూహురైరహ్ (రజి) తెలిపిరి. ప్రతి దానిని అల్లాహ్ తఆలా పుట్టించినప్పుడు మరి అల్లాహ్ తఆలాను ఎవరు పుట్టించారు? అని ప్రజలు ఒకరినొకరు ప్రశ్నింతురు. ఇటువంటి వారిని మీరు చూచినప్పుడు قُلْ هُوَاللّٰهُ اَحَدٌ ను మొత్తం చదవగలరు. అనగా ఇఖ్లాస్ అధ్యాయమును చదువుము. దీని భావమును ఆలోచించినచో అల్లాహ్ తఆలాను ఎవరు పుట్టించలేదని, అతడు ఆది నుండి వున్నాడు, చివరి వరకుండును, ఎల్లప్పుడున్నాడు, ఎల్లప్పుడుండునని అర్థమగును. షైతాన్ నుండి రక్షణ కోరినచో అతనికెవరు నష్టము కలిగించలేరు.

సెహల్ బిన్ సాద్ (రజి) ఇట్లనిరి. ఒక వ్యక్తి నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి తమ బీదత్వము గురించి ఫిర్యాదు చేసెను. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నీవు నీ గృహములో ప్రవేశించినప్పుడు అస్సలాము అలైకుమ్ అనుము. మరెవరు లేకున్నా తమపైనే సలాం పంపుకొనుము. ఒక్క సారి قُلْ هُوَاللّٰهُ اَحَدٌ చదువుము. ఆ వ్యక్తి అలాగే చేసెను. అప్పుడు అల్లాహ్ తఆలా అతనికి ఎంత ఆహారము నొసంగెననగా పొరుగింటి వారు కూడ లబ్ది పొందసాగెను. మానవుడు దైవ ఏకత్వ పాఠము నేర్చుకొన్నప్పుడు, పాటించినప్పుడు, సర్వ ప్రకృతులు, శక్తులకు అల్లాహ్ తఆలాయే యజమాని అని భావించుము, అప్పుడు అల్లాహ్ తఆలా నొసంగును. నిష్టాపరునికి అతని ఊహకందని మార్గములచే అల్లాహ్ తఆలా ఆహారము నొసంగునని అల్లాహ్ తఆలా అనెను.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించిరని హ॥్రజత్ జాబిర్ (రజి) తెలిపిరి. ప్రతి రోజు 50 సార్లు قُلْ هُوَاللّٰهُ اَحَدٌ ను చదివిన వ్యక్తిని లేచి నిలబడి స్వర్గములో ప్రవేశించుమని ప్రళయ దినమున సమాధి నుండి పిలువబడును. నజాశీ సోదరి కుమారులైన ఇబ్నె దైలమీ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు సేవలు కూడ చేసేవారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరని తెలిపిరి. నమాజ్‌లో లేదా ఇతర సమయములో قُلْ هُوَاللّٰهُ اَحَدٌ వంద సార్లు చదివిన వ్యక్తికి అల్లాహ్ తఆలా నరకము నుండి మోక్షము అందించును.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇఖ్లాస్ అధ్యాయ ప్రాముఖ్యత ఇది. సమద్ భావమును తెలుపుచు హ॥్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. అతడు తప్ప మిగతా వస్తువులన్నియు నాశనమగు వస్తువులే. కాని అల్లాహ్ తఆలా ఉనికి స్వయంభువు. సమద్ అనగా అవసరం లేని ఉనికి అని ప్రజలు భావిస్తారు. కాని సమద్ అనగా నాశనము కాని, అంతము కాని, అతని వలె పుట్టని వస్తువు అని అర్థము.

మూడు ఖుల్‌లను చదువు ప్రాముఖ్యత హదీసులలో ప్రస్తావించబడెను. ఆంహ॥్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెలిపిరని హ॥్రజత్ ఉఖ్బా బిన్ ఆమిర్ జహ్నీ ఉల్లేఖించిరి. ఈ అధ్యాయములు లేదా వాక్యము వంటి వాటితో ఎవరు అల్లాహ్ తఆలా శరణు పొందలేదు. ఇంత కంటే గొప్పగా యాచించే మరో మార్గము లేదు. జిన్నాతులు, మానవుల దిష్టి నుండి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం శరణము యాచించేవారు. ముఅవ్విజతైన్ (ఫలఖ, అన్నాస్) అవతరించిన తరువాత వారు సల్లల్లాహు అలైహి వసల్లం వీటినే అలవర్చుకొరిని.

హ[జ్రత్ ఇబ్నె ఆబిస్ ఇట్లు తెలిపిరి. ఒక సారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నాతో ఇట్లనిరి. ఓ ఇబ్నె ఆబిస్ శరణము పొందు గురించి అన్నిటికంటే ఉత్తమమైన వాక్యములు నేను నీకు నేర్పనా? ఓ రసూలుల్లాహ్ తప్పక అని నేనంటిని. ఆ అధ్యాయములు ఫలఖ్, అన్నాస్ అని వారనిరి. చివరి రెండు అధ్యాయముల ప్రాముఖ్యతను తెలుపుచు ఒక అనుచరులు ఇట్లనిరి. మేమొకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ప్రయాణించుచుంటిమి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వెనుక నుండి మా వద్దకు వచ్చి, నా భుజములపై హస్తము వాల్చి ఇట్లనిరి. اعوذبرب الفلق చదువుము. నేనీ వాక్యమును చదివితిని. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఈ అధ్యాయమును పూర్తిగా చదివిరి. నేను వారి వెంట దీనిని చదివితిని. అనంతరం اَعُوْذُ بِرَبِّ النَّاسِ చదవాలని అనిరి. వారు కూడ పూర్తిగా చదివిరి. నేను కూడ చదివితిని. నమాజ్ చదివినప్పుడు ఈ రెండు అధ్యాయములను చదవమని వారనిరి.

ఉఖ్బా బిన్ ఆమిర్ జహ్నీ ఇట్లు తెలిపిరి. ఒక ప్రయాణములో నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తోడు వుండగా ఫజర్ సమయమ్యెను. వారు అజాన్ పిలుపునిచ్చిరి. తరువాత ఇఖామత్ పలికిరి. మరల నన్ను తమ కుడి వైపు నిలబెట్టుకొని, ముఅవ్విజతైన్ చదివితిరి. నమాజ్ పూర్తి చేసుకున్న తరువాత నువ్వేమి (ఆశ్చర్యముతో) చూస్తున్నావని నాతో అనిరి. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నేను చూసితినని నేనన్నాను. నీవు నిద్రించే ముందు నిద్ర నుండి లేచిన తరువాత నీవు వీటిని చదవమని వారు సల్లల్లాహు అలైహి వసల్లం అనిరి.

మన ఆధ్యాత్మిక ప్రగతి, షైతాన్ దాడుల నుండి రక్షించుకొనుటకు, జమాఅత్ పరంగా ఇస్లాంనకు వ్యతిరేకంగా జరుగుచున్న కుట్రల నుండి తప్పించుకొనుటకు ఈ అధ్యాయముల ప్రాముఖ్యతను బట్టి ఈ కాలములో వీటిని చదివే ప్రాముఖ్యత మరింత పెరగిపోయినది. నేడు ఒక వైపు ఇస్లాంనకు వ్యతిరేకంగా, ఇస్లాం వ్యతిరేక శక్తులు చాలా చలాకీగా ప్రయత్నములు కొనసాగించుచున్నవి. మరో వైపు నామమాత్రపు ముస్లిం ఉలమాలు, ముస్లిం నాయకులు అశాంతి, పీడనముతో కూడిన పరిస్థితిని ఏర్పాటు చేశారు. మసీహ్ మౌవూద్ (అ)నకు వ్యతిరేకంగా ముస్లిం ఉలమాలు సామాన్య ముస్లిములను రెచ్చగొట్టి షైతానీ శక్తులను బలపరచుచున్నారు. ఇదే విధముగా నాస్తికము కూడ ఇప్పుడు బలపడచున్నది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. మసీహ్ మౌవూద్ శత్రువుల శత్రుత్వమును ఎదుర్కొనునప్పుడు మీరిట్లు దుఆ చేయగలరు. సృష్టి బాహ్యాంతర దుష్టము నుండి నేను అల్లాహ్ శరణు యాచించుచున్నాను. పగలును పుట్టించు అనగా కాంతిని వెదజల్లుట అతని అధీనములో గలదు. ఈ కాంతి ఆధ్యాత్మిక కాంతి. మసీహ్ మౌవూద్ అవతరించడంతో అది ప్రత్యక్షమయ్యెను. అంధకార రాత్రి అనగా మసీహ్ మౌవూద్ నిరాకరణ మోసముల రాత్రి నుండి అల్లాహ్ తఆలా శరణము యాచించుచున్నాను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఒక వైపు ఇస్లాం బోధనను నిందించుచున్న ఇస్లాం శత్రువులున్నారు. మరో వైపు తమ తప్పును వీడదలచని ఇస్లాం ఉలమాలున్నారు. మసీహ్ మౌవూద్‌నకు విరుద్ధముగా ప్రజలను రెచ్చగొట్టుచున్నారు. ఈ అధ్యాయముల భావమును అర్థము చేసుకొంటూ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సున్నత్‌ను ఆచరించుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక! (ఆమీన్)

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

........................................................................

........................................................................

........................................................................